మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD — తెలుగు దిన పత్రిక — RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 20-08-2025 | సంపుటి : 14 | సంచిక :75 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 20-08-2025 | Volume :14 | Issue:75 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న ఎన్డీఏ..




హైదరాబాద్, ఆగస్టు19 ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ప్రకటించడం హర్షణీయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది తెలుగు ప్రజల ప్రతిష్టను పెంచే విధంగా తీసుకున్న నిర్ణయమని ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థను ఎన్డీఏ కూటమి అపహాస్యం చేస్తోందని ధ్వజమెత్తారు.

దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీఏ దుర్వినియోగం చేస్తోందని ఫైర్ అయ్యారు. ఇవాళ(మంగళవారం) హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒకవైపు, రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న ఎన్డీఏ కూటమి మరోవైపు ఉన్నాయని చెప్పుకొచ్చారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్న వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనపై ఉందని ఉద్ఘాటించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి తెలుగు రాష్ట్రాల్లోని అన్ని పార్టీలు మద్దతుగా నిలవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గెలుపునకు చంద్రబాబు, కేసీఆర్, పవన్ కల్యాణ్, జగన్ కృషిచేయాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని సూచించారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ సభ్యుడు, ప్రతినిధి కాదని స్పష్టం చేశారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి ఏ పార్టీతో సంబంధం, అనుబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రాజ్యాంగ పరిరక్షకుడిగా వ్యవహారిస్తారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఓబీసీ రిజర్వేషన్ల కోసం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఎంతో కృషి చేశారని చెప్పుకొచ్చారు. బీసీ బిల్లు ఆమోదం పొందాలంటే న్యాయకోవిదుడు కీలక పదవిలో ఉండాలని సూచించారు. రాధాకృష్ణన్ గెలిస్తే.. బీసీలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదని తెలిపారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని నొక్కిచెప్పారు. ఆత్మప్రబోధానుసారం ఓటు వేయాలని ఎంపీలందరికీ విజ్ఞప్తి చేశారు. ఇది తెలంగాణ వర్సెస్ తమిళనాడు కాదని వెల్లడించారు. రాజ్యాంగాన్ని రక్షించేవారికి, రాజ్యాంగాన్ని గౌరవించనివారికి జరిగే పోరాటమని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపై

### రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు



వికారాబాద్ జిల్లా, ఆగస్టు19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంఉద్యోగులను సైతం మోసం చేస్తోందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. రాబోయే ఏ ఎన్నికలు అయినా బీజేపీ అభ్యర్థులే గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇవాళ(మంగళవారం) వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత మొదటి సారి వికారాబాద్ జిల్లాకు రాంచందర్ రావు వచ్చారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంచందర్ రావుకు ఘనస్వాగతం పలికారు. ఆయనను గజమాలతో సన్మానించారు బీజేపీ శ్రేణులు. తేజ ఫంక్షన్ హాల్లో కార్యకర్తల సమావేశంలో పాల్గొని రాంచందర్ రావు ప్రసంగించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని రాంచందర్ రావు ధ్వజమెత్తారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు రాంచందర్ రావు.రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని రాంచందర్ రావు దిశానిర్దేశం చేశారు

## కాంగ్రెస్ పైకేటీఆర్ షాకింగ్ కామెంట్స్..



హైదరాబాద్, ఆగస్టు 19: తెలంగాణ కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ.. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. కాంగ్రెస్ సర్కార్‌కు ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వడం చేతకాదు.. సుంకిశాల రిటైనింగ్ వాల్ సరిగ్గా కట్టించే తెలివి లేదు.. చివరికి ఓ చెక్ డ్యామ్ కూడా నిర్మించలేని కాంగ్రెస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టుపై మాత్రం బురద జల్లుతారని, ఇది సిగ్గుచేటు అంటూ వి వ ం ం ్ శ ల ం గుప్పించారు. మహబూబ్‌నగర్‌లోని అడ్డాకుల మండలం గుడిబండ పెద్ద వాగుపై కాంగ్రెస్ కాంట్రాక్టర్ నిర్మించిన చెక్ డ్యామ్ రెండునెలల్లోనే ఎందుకు కొట్టుకుపోయిందో సీఎం రేవంత్ సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. నాసిరకం పనులు చేసి రైతుల పొలాలు, మోటర్ పైప్ లైన్లు, చివరికి ట్రాన్స్‌ఫార్మర్ కూడా కొట్టుకుపోయే దుస్థితికి కారణమైన ప్రతి ఒక్కరిపై సర్కారు చర్య తీసుకుని బాధితులను ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల మాట దేవుడెరుగు చివరికి ఒక్క ఇటుక కూడా సరిగా పేర్చలేని దద్దమ్మ ప్రభుత్వం అని.. కాంగ్రెస్ సర్కారు ముక్కు నేలకు రాసి మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టుపై నోరు పారేసుకోమని లెంపలేసుకోవాలంటూ కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు.టన్నెల్ తొవ్వడం చేతకాదు.. సుంకిశాల రిటైనింగ్ వాల్ సరిగ్గా కట్టించే తెలివిలేదు.. చివరికి ఓ చెక్ డ్యామ్ ను కూడా నిర్మించలేని కాంగ్రెస్ సన్నాసులు కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద జల్లడం సిగ్గుచేటు.. మహబూబ్‌నగర్ లోని అడ్డాకుల మండలం గుడిబండ పెద్ద వాగుపై కాంగ్రెస్ కాంట్రాక్టర్ నిర్మించిన చెక్ డ్యామ్ రెండునెలల్లోనే ఎందుకు కొట్టుకుపోయిందో సీఎం రేవంత్ సమాధానం చెప్పాలి. నాసిరకం పనులు చేసి రైతుల పొలాలు, మోటర్ పైప్ లైన్లు, చివరికి ట్రాన్స్‌ఫార్మర్ కూడా కొట్టుకుపోయే దుస్థితికి కారణమైన ప్రతి ఒక్కరిపై సర్కారు చర్య తీసుకుని బాధితులను ఆదుకోవాలి. ప్రాజెక్టుల మాట దేవుడెరుగు చివరికి ఒక్క ఇటుక కూడా సరిగా పేర్చలేని ఈ దద్దమ్మ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సర్కారు ముక్కు నేలకు రాసి మరోసారి కాళేశ్వరం ప్రాజెక్టుపై నోరు పారేసుకోమని లెంపలేసుకోవాలి.' అని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు.

## కేంద్రానికి కేటీఆర్ సంచలన లేఖ.

హైదరాబాద్, ఆగస్టు19 జీఎస్టీ కౌన్సిల్ సమావేశం రేపు (బుధవారం) జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఇవాళ(మంగళవారం) బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ స్లాబ్ రద్దు లేదా మార్పు అంటూ కేంద్రం గత వారం రోజులుగా ప్రచారం చేసుకుంటుందని చెప్పుకొచ్చారు. వీటి ద్వారానే ప్రజల జీవితాల్లో నిజమైన దీపావళి వస్తుంది అంటూ ప్రావగాండ చేస్తోందని విమర్శించారు. గత పుష్కరకాలంగా లక్షల కోట్ల రూపాయలు పెంచిన పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ రేట్ల రూపంలో ప్రజల నుంచి దోచుకుందని ధ్వజమెత్తారు మాజీ మంత్రి కేటీఆర్.ఒకవైపు ప్రతినెల వేలాది రూపాయలు పెట్రోల్, ఎల్పీజీ, డీజిల్ రూపంలో భారం మోపుతూ%ొ% జీఎస్టీ స్లాబ్ మార్పుతో కేవలం వదుల రూపాయల భారం తగ్గిస్తామంటూ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. ధరల తగ్గింపుపైన చిత్తశుద్ధి ఉంటే దానికి ప్రాథమిక కారణమైన పెట్రో ధరలను తగ్గించాలని సూచించారు. పెట్రోల్, డీజిల్ తగ్గితే రవాణా భారం తగ్గి దాదాపు అన్ని వస్తువుల ధరలు

2 లో



## మోదీ అంటే భయమా.. భక్తా..



హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి మరోసారి మోదీ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. తెలంగాణకు కేంద్రం యూరియా సరఫరా చేయకుండా ప్రధాని మోదీ అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మోదీకి మొదటి నుంచి తెలంగాణపై వివక్షత భావం ఉందని తెలిపారు. రాష్ట్ర రైతాంగానికి అవసరం మేరకు.. యూరియా సరఫరా చేయకుండా.. వివక్ష పూరిత వైఖరి ప్రదర్శిస్తోన్న కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరిని పార్లమెంట్‌లో రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు ఎండగట్టారని పేర్కొన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలతో.. గొంతు కలిపి పార్లమెంట్‌లో తెలంగాణ రైతుల పక్షాన నిలిచిన ఎంపీ ప్రియాంక గాంధీకి సీఎం ఎక్స్ వేదికగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.రాష్ట్ర రైతాంగ అవసరాల మేరకు యూరియా సరఫరా చేయాలని లేఖల రూపంలో, విజ్ఞప్తుల రూపంలో పదే పదే కోరినా కేంద్రం స్పందించకపోవడం దారుణమని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్త చేశారు. రాష్ట్ర రైతాంగానికి అండగా నిలవాల్సిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ మోదీ భజనలో బిజీగా ఉన్నారని విమర్శించారు. మన రైతుల కోసం.. మోదీ సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుకు%ొ% మాతో కలిసి రావాల్సిన.. బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో పత్తా లేరని ఎద్దేవా చేశారు. గల్లీలో లొల్లి చేయడానికి ఉత్సాహం చూపే వాళ్లు%ొ% ఢిల్లీలో మోదీని ప్రశ్నించడానికి ఎందుకు భయపడుతున్నారని రేవంత్ ప్రశ్నించారు. మోదీ అంటే భయమా.. భక్తా..అని సీఎం నిలదీశారు.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..




ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాజస్థాన్‌లోని కోటా-బుండిలో కొత్త గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రూ.1507 కోట్లు నిధులు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి విడుదల చేశారు. కటక్-భువనేశ్వర్ ఆరు లేన్ల రింగ్ రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ. 8307 కోట్ల నిధులు కేటాయించారు. కోటా ఎయిర్‌పోర్ట్‌ను 1507.00 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయడానికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇచ్చిన ప్రతిపాదనకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. కోటా రాజస్థాన్‌కు పారిశ్రామిక, విద్యా కేంద్రంగా ప్రసిద్ధి చెందింది. ఈ కొత్త విమానాశ్రయం కోటా అభివృద్ధికి ఊతమిస్తుందని భావిస్తున్నారు.
రాజస్థాన్ ప్రభుత్వం ఇప్పటికే %ూ%-321 మోడల్ విమానాల

2 లో

## హౌసింగ్ స్కీమ్‌లో అవినీతి..

హుజుర్‌నగర్, ఆగస్టు19 హుజుర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని జానపహాడ్ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో జరిగిన అవకతవకలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీరియస్‌గా స్పందించారు. అవకతవకల విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ కేసు నమోదు చేయాలంటూ జిల్లా కలెక్టర్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తక్షణమే రంగంలోకి దిగిన జిల్లా

2 లో



## కూకట్‌పల్లి లో దారుణం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో సంచలన సృష్టించిన కూకట్‌పల్లి మైనర్ బాలిక సహస్ర మర్డర్ కేసులో కీలక పురోగతి చోటుచేసుకుంది. ఒక అనుమాతుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. బాలిక ఉంటున్న బిల్డింగ్‌లోనే అద్దెకు ఉంటున్న సంజయ్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. బాలిక సహస్ర హత్య తరువాత సంజయ్ అక్కడకక్కడే అనుమానాస్పదంగా తిరిగినట్లు పోలీసులు తెలిపారు. ఆ అనుమానంతో సంజయ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు వెల్లడించారు.కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒంటరిగా ఉన్న 11 ఏళ్ల బాలిక సహస్రని గుర్తుతెలియని వ్యక్తి దారుణంగా హత్య చేశాడు. బాలిక గొంతుకోసి.. ఆపై కడుపులో పొడిచి కిరాతకంగా చంపేశాడు. అయితే ఈ కేసు దర్యాప్తులో భాగంగా చుట్టుపక్కల ఉన్న వందల సీసీ కెమెరాల ఫుటేజీలను పోలీసులు పరిశీలించారు.

2 లో

# కూకట్‌పల్లి లో దారుణం

దుండగుడు ఇంట్లో చొరబడి బాలికపై లైంగిక దాడికి పాల్పడేందుకు ప్రయత్నించి ఉంటాడని.. తప్పించుకోవడానికి ప్రయత్నించిన బాలిక ప్రతిఘటించడంతోనే నిందితుడు ఈ దారుణానికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.అయితే బాలికపై చిన్న పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. బాలిక ఒంటిపై 20కి పైగా కత్తి పోట్లు ఉన్నాయని తెలిపారు. ఎక్కువగా మెడ భాగంలో కత్తిపోట్లు ఉన్నాయని చెప్పుకొచ్చారు. కేసు దర్యాప్తు కోసం ఐదు టీములు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నామన్నారు. హత్య జరిగిన ఇంటికి సంబంధించిన ఫుటేజ్ లభ్యం అయినట్లు పోలీసులు వెల్లడించారు.

# కేంద్రానికి కేటీఆర్ సంచలన లేఖ.

తగ్గుతాయని వివరించారు మాజీ మంత్రి కేటీఆర్.పెట్రోల్, డీజిల్, ఎల్పీజీపైన పన్నులు తగ్గించి.. సెస్సులను పూర్తిగా ఎత్తివేసి మీ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని.. లేకపోతే మీ మాటలు అసత్యాలుగానే మిగిలిపోతాయని విమర్శించారు. చేనేతపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని పూర్తిగా రద్దు చేయాలని సూచించారు. విద్యకు సంబంధిత ఫీజులపై విధించే జీఎస్టీని పూర్తిగా తొలగించాలని కోరారు. క్యాన్సర్ చికిత్సకు అవసరమైన మందులు, ప్రాణాలు కాపాడే జీవనావశ్యక ఔషధాలపై జీఎస్టీని పూర్తిగా తొలగించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు.

# హౌసింగ్ స్కీమ్‌లో అవినీతి..

కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ సదరు కార్యదర్శి వెంకటయ్యను సస్పెండ్ చేయడంతో పాటు ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఒకటి, రెండు రోజుల్లో వెంకటయ్య అరెస్ట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..

నిర్వహణకు అనువైన 440.06 హెక్టార్ల భూమిని ఏఏఐకి బదిలీ చేసింది. ఈ ప్రాజెక్టులో భాగంగా 20,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1000 పీక్ అవర్ ప్యాసింజర్లను నిర్వహించగల సామర్థ్యం గల టెర్మినల్ భవనం నిర్మాణం, ఏటా 20 లక్షల మంది ప్రయాణీకుల సామర్థ్యం , 7 పార్కింగ్ బే లతో కూడిన ఆప్రాన్, రెండు లింక్ టాక్సీవేలు, ఏటీసీ కమ్ టెక్నికల్ బ్లాక్, ఫైర్ స్టేషన్, కార్ పార్క్, అనుబంధ పనులు చేపట్టనున్నారు. ఒడిశాలోని కటక్-భువనేశ్వర్ రింగ్ రోడ్డు నిర్మాణంతో పర్యాటక రంగానికి చాలా ఉపయోగం జరుగుతుందని కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా దేశంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు, ఆర్థిక కార్యకలాపాలు కూడా పుంజుకుంటాయని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది. కాగా కీలకమైన గేమింగ్ బిల్లును కేంద్రం బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. దీనితో ఆన్‌లైన్ గేమింగ్ రంగంలో కొత్త మార్పులు రానున్నాయి.

# అశోక్ నగర్ డేనేజీ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తా : మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్



**ఉప్పల్, ఆగష్టు 19 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ పరిధి లోని అశోక్ నగర్ లో తీవ్రమైన డ్రైనేజ్ పొంగి పొర్లుతుండడంతో స్థానిక ప్రజలు అన్నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజలు మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ అవుట్లెట్ సమస్య పరిష్కారం కోసం సమస్య కోసం స్థానిక వాటర్ బోర్డు ఏ ఈ వేణు గోపాల్ తో కలిసి మంగళవారం అశోక్ నగర్ ప్రాంతాన్ని కప్పర సాయికిరణ్ గౌడ్ సందర్శించి సమస్య పరిష్కారం కోసం అవసరమైన చర్యలు చేపడతామన్నారు . అశోక్ నగర్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాలనీవాసులకు కప్పర సాయికిరణ్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఉపేందర్ రెడ్డి, శేఖర్, సంపత్, శ్రీకాంత్, చంద్రయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల గోదాం తనిఖీ చేసిన తహసిల్దార్



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిరుమలగిరి పట్టణం లోని మన గ్రోమోర్ ఎరువుల గోదాము ను ఎంపీడీఓ లాజర్, ఏ ఇ ఓ వెంకటరెడ్డి, గిరదావర్ జార్జ్ రెడ్డి గారి తో కలిసి తహసీల్దార్ భాశెట్టి హరిప్రసాద్ తనిఖీ చేశారు, ఇట్టి గోదాములో ప్రస్తుతం 348 బస్తాలు యూరియా అందుబాటులో వుంది, బ్లాక్ మార్కెట్ గాని ఎక్కువ ధరకు అమ్మిన లేదా గుళికలు కొంటె ఇస్తాము అని రైతు లను ఇబ్బంది పెట్టినచో కఠిన చర్యలు తీసుబడు నని హెచ్చరించారు.

# పరమేశ్వర్ రెడ్డి చొరవతో "బస్తీబాట"లో వచ్చిన సమస్యలకు చెక్ : నెమలి అనిల్ కుమార్

-మల్లాపూర్ ఓల్డ్ విలేజ్ లో ఉన్నతాధికారుల విస్తృత పర్యటన






**ఉప్పల్, ఆగష్టు 19 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ విలేజ్ లో ఇటీవల గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ నిర్వహించిన "బస్తీబాట " కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరగా మంగళవారం కాప్రా ఈ ఈ. నాగేందర్ , డి ఈ. రూపా, ఏ ఈ. స్రవంతి ,జలమండలి డీజీమ్ సతీష్ , ఏఈ. సిరాజుద్దీన్ లు ఓల్డ్ మల్లాపూర్ విలేజ్ లో పర్యటించి సమస్యలను పర్యవేక్షించారు. సమస్యలను పరిష్కరించే విధంగా రేపే పనులను ప్రారంభించాలని ఆదేశించడంతో బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి ,సూపర్వైసర్ నరేష్ ,శివ ,కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్ ,సురేష్ గౌడ్ ,రఘు ,హరి తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్ల ధర్నా

తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో





**ఉప్పల్, ఆగష్టు 19 ( నమస్తే హైదరాబాద్)** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట మంగళవారం ఆశా వర్కర్లు తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. దీర్ఘ కాలికంగా ఉన్న తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దవాఖాన ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేవతి మాట్లాడుతూ ఆశా వర్కర్ల జులై నెల పారితోషికం వెంటనే చెల్లించడంతో పాటు తమకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం అందించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలని, అర్హులైన ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎంగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, ఆశాలకు పని భారం తగ్గించి, రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఉన్నికృష్ణ, ఉప్పల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జే. వెంకన్న, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# శ్రీకాంత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, ఆగష్టు 19 నమస్తే హైదరాబాద్ : రామంతాపూర్ ఘటనలో మృతి చెందిన శ్రీకాంత్ రెడ్డి కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంది ఆగి రెడ్డి ,ఆకారపు అరుణ్,కంది శ్రవణ్ రెడ్డి,లుకాస్,సందీప్,భాస్కర్ లు పరామర్శించారు.



మంగళవారం రామంతాపూర్ శారదా నగర్ లోని శ్రీకాంత్ రెడ్డి తండ్రి అంజిరెడ్డి ని ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.
సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. అన్ని వేళలా నేను సైతం మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# తొండలో గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే

**తిరుమలగిరి, (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)**తిరుమలగిరి మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపుకు గురైన తిరుమలగిరి మండలం తొండ గ్రామ ఎస్సీ బీసీ కాలనీ నీ పరిశీలించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు తొండ గ్రామంలోని ముంపు గురైన ప్రాంతాలను పరిశీలించామని అన్నారు. నష్టపోయిన వారికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే రోడ్డు వెడల్పు లో భాగంగా కల్వర్టును నిర్మిస్తున్న కాంట్రాక్టర్ అధికారులపై ఎమ్మెల్యే మండిపడ్డారు ఒక పథకం ప్రకారం కల్వర్టులను నిర్మించకపోవడం మూలంగానే వర్షాలకు వరద నీరు గ్రామాలకు చేరి ముంపు గురయ్యాయని దీంతో ఎంతోమంది ప్రజలు నష్టపోయారని ఆయన అన్నారు. అంగన్వాడి స్కూల్ పూర్తిగా అకాల వర్షంతో నిండిపోయి లోపట ఉన్న ఆహార సరుకులు రిజిస్టర్లు బియ్యం వంట సామాగ్రి పూర్తిగా తడిసిపోయినాయి అంగన్వాడి సూపర్వైజర్ మంగమ్మ ను అడిగి తెలుసుకున్నారు. వెంటనే జిల్లా అధికారులు పర్యటించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు . రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ తోపాటు బీసీలకు ఇతరులకు ఇందిరమ్మ ఇంది పిల్ల నిర్మాణంలో భాగంగా నిరుపేదకు ఇండ్లు చేసిందని అని అన్నారు. లబ్ధిదారులు వెంటనే పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం కింద ఇల్లు మంజూరు చేశారని ఆయన చెప్పారు. ఎస్సీ ఎస్టీలకు 600000 బీసీల తో పాటు ఇతరులకు ఐదు లక్షలు



ప్రభుత్వం అందజేస్తుందని ఆయన అన్నారు. పారదర్శకంగా నిర్మించుకోవాలని ఆయన కోరారు. అనంతరం హైవే రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ హరిప్రసాద్, ఎంపీడీవో లాజర్ అంగన్వాడి సూపర్వైజర్ కందుకూరు మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై నరేష్, సుంకరి జనార్ధన్, మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లంల నాగరాజు, కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య తో పాటు గ్రామ ప్రజలు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రామంతపూర్ ఘటన బాధిత కుటుంబాలకు 50 లక్షల రూపాయల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి

## - రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ డిమాండ్

## - స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్న వ్యాపారస్తులు, పార్టీలు, విద్యా సంస్థలు






**ఉప్పల్, ఆగష్టు 19 ( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ ఘటనలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ బిజెపి పార్టీ బంద్ కు పిలుపునివ్వడంతో మంగళవారం స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు మూసివేసి బంద్ పాటించారు. రామంతపూర్ ప్రధాన రహదారిపై రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, టిఆర్ఎస్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ గత పది రోజులుగా ఏ వార్త పత్రికల్లో చూసినా ముఖ్యమంత్రి సమీక్షా నిర్వహించారని, జిల్లా ఇంచార్జ్ మంత్రులు పరిశీలిస్తున్నారని,అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని ప్రకటనలు ఇస్తున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపితే ఏం జరుగుతుంది అనే దానికి నిదర్శనం ఆదివారం రాత్రి రామంతాపూర్ లో ఆరుగురు మృతి చెందిన సంఘటన ఈ ప్రభుత్వం నామ్ కే వాస్తే నా, కాంకే వాస్తే నా అని మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. విద్యుత్ ఘాతానికి రామంతపూర్ లో ఆరుగురు మృతిచెందిన సంఘటనకు నిరసనగా రామంతపూర్ బందుకు పిలుపునివ్వడం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పనిచేస్తున్నాడా లేదా అనే దానికి నిదర్శనం రామంతపూర్ బంద్ జరగడమేనన్నారు . ఈ బందులో రాజకీయ పార్టీలు, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల ఎక్స్గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. కాంకే వాస్తవ ఐదు లక్షలు కేటాయిస్తామంటే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.

# మహనీయుల స్మారకం కొరకు 5 ఎకరాలు కేటాయించాలి



**హనుమకొండ, ఆగష్టు 19, నమస్తే హైదరాబాద్** మహనీయుల స్మారకం కొరకు 5 ఎకరాలు కేటాయించాలని హనుమకొండ జిల్లా ఓబీసీ నాయకులు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో 5 ఎకరాలు భూమిలో పూలే భవన్, కేయూ జంక్షన్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం నెలకొల్పాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిషా కు ఓబీసీ నాయకులు వినతి పత్రం సమర్పించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కే.యూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్,తెలంగాణ గౌడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగానీ యాదగిరి గౌడ్,ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆచార్య గడ్డం భాస్కర్, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భుట్టి శ్యామ్ యాదవ్, రాజగోపాల్, వేణుమాధవ్, సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతి కుమార్, లక్ష్మీపతి, రవీందర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, వీరస్వామి, డా. మల్లయ్య, వినోద్ గౌడ్, పులి మోహన్ గౌడ్, గడ్డం నాగేశ్వర్, అనురామ్, ప్రవీణ్, మౌనిక, బొలికొండ రవి గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై విద్యా వెలుగు: ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విశిష్ట కార్యక్రమం







**ఉప్పల్, ఆగష్టు 19 ( నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్ ు నేటి వేగంగా మారుతున్న ఆర్థిక ప్రపంచంలో, యువతకు ఆర్థిక అక్షరాస్యతను అందించడం అత్యవసరం, ఈ దృష్టితో, ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం విశిష్ట ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆర్థిక నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా సాగింది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ధృవీకృత ఎస్ ఈ బి ఐ ఆర్థిక అక్షరాస్యత శిక్షకులు (స్మార్ట్ ట్రైనర్) ప్రముఖ ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు ఎం. శ్రీనివాస్ రెడ్డి హాజరై, తన అనుభవాన్ని విద్యార్థులతో పంచుకున్నారు.

ఆయన ప్రసంగంలో వ్యక్తిగత బడ్జెటింగ్ ప్రాథమికాంశాలు , పొదుపు, ముందస్తు పెట్టుబడి ప్రాముఖ్యత , మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, బీమా వంటి ఆర్థిక సాధనాల అవగాహన, ఆర్థిక మోసాల నివారణ, సెబీ పాత్ర: పెట్టుబడిదారుల రక్షణ మార్కెట్ నియంత్రణ " ఆర్థిక ప్రణాళిక అందరికీ అవసరం."లి అని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు.

ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థుల ఆర్థిక భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సహా ఆచార్యులు సి.హెచ్. సత్యనారాయణ నిజ జీవిత కేస్ స్టడీస్ ద్వారా స్మార్ట్ ఫైనాన్షియల్ అలవాట్లను వివరించారు. భవిష్యత్తులో మరిన్ని జ్ఞాన-ఆధారిత కార్యక్రమాలను నిర్వహించేందుకు తన అంకితభావాన్ని పునరుద్ఘాటించారు.

వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు ఎల్ అనూష సెబీ విద్యా సామగ్రిని విద్యార్థులకు అందించారు. డిజిటల్ ఫైనాన్షియల్ సాధనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.ఎస్ యమునారాణి, ఎన్ఎస్ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తొండ గ్రామంలో పాత బావితో పొంచి ఉన్న ముప్పు



**తిరుమలగిరి నమస్తే హైదరాబాద్: (ఆగష్టు 19)** మండల పరిధిలోని తొండ గ్రామం మధ్యలో ఉన్న పాత బావితో ప్రమాదం పొంచి ఉందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎర్రగట్టు లక్ష్మయ్య గడం ఉదయ్ నాగులగాని వెంకన్న నాగులగాని మోహన్ రావ్ ఇండ్ల మద్యలొ పాతబావి ఉన్నది.మా చుట్టుపక్కల వాల్లు మరియు గ్రామంలోని చాలమంది వారి వారి ఇండ్లనుండి ఏదిపడితె అది అన్ని రకాల చెత్తను ఈ బావిలో వేస్తున్నారు వద్దంటె మిరేవ్వరు మమ్ముల వద్దనడానికి అని గొడవపడుతున్నారని బావి చుట్టుపక్కల ఇండ్ల ప్రజలు వాపోతున్నారు. ఈ బావిలో చెత్తాచెదారం వేయడం వలన దుర్వాసన భరించలేకపోతున్నామని, బావిలో నీరు ఉండడంతో దోమలు వ్యాపించి నిత్యం రోగాల బారినపడి చుట్టుపక్కల ప్రజలు అనారోగ్యాలపాలై అన్ని విదాల నష్టపోతున్నామని,దయచేసి గ్రామ కార్యదర్శి, మండల అధికారులు వైద్యశాఖ అదికారులు స్పందించి మాకు ఈ బావిని పూడ్చి రోగాల బారినుండి రక్షించండని బావి చుట్టుపక్కల ప్రజలు కోరుతున్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి -సీఐ నాగేశ్వరరావు






**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 19)** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నాగారం సర్కిల్ సీఐ నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఫణిగిరి ఆనంద్ గార్డెన్స్‌లో నాగారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు కులమతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, గణేష్ నిమజ్జనం సమయంలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠ నుంచి నిమజ్జనం పూర్తయ్యేంత వరకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత నిర్వహకులదే అని, ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని, రాత్రి 10 గంటల వరకు మాత్రవే స్పీకర్లను వినియోగించాలన్నారు. గణేష్ మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదని,మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధమన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని తెలిపారు. పోలీసుల సలహాలు, సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, తహసీల్దార్ హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో మారయ్య, విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ గ్రామాలకు చెందిన వినాయక నిర్వాహకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళుతున్న బీపీఎంకు సన్మానం



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 19)**నాగారం సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని పర్సాయపల్లి బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న గుండు రమేష్‌కు హైదరాబాద్‌లోని రైల్వే మేయిల్ సర్వీస్ (ఆర్ఎంఎస్) జడ్‌డివిజన్‌లో మల్టి టాస్కింగ్ స్టాఫ్ (ఎంటీఎస్)గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా మంగళవారం నాగారం సబ్ ఆఫీస్‌లో గుండు రమేష్‌ను పోస్టల్ సిబ్బంది శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ దేవదాసు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు షేక్ జలాల్, గౌస్, యాకూబ్‌ఆలీ, నర్సయ్య, సుమన్, కిషోర్, వంశీ, లింగమల్లు, వివిధ గ్రామాల బ్రాంచ్ పోస్టుమాస్టర్లు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్టుమాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కేబుళ్లు కట్.. నెట్ ప్రొవైడర్స్, ఉద్యోగుల ఫైర్.. అసలు ఏం జరిగిందంటే..?

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ స్తంభాలపై ఉండే కేబుళ్లను కట్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. విద్యుత్ షాక్ వల్ల ఇటీవల పలువురు మరణించారు. బండ్లగూడలో ఇద్దరు, రామంతాపూర్‌లో ఇద్దరు కరెంట్ షాక్‌తో చనిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఈ అంశాలపై రివ్యూ నిర్వహించిన భట్టి.. తక్షణమే కేబుళ్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు కేబుళ్లను కట్ చేస్తున్నారు. అధికారుల చర్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. చాలా మంది నెట్ రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే ఉద్యోగులు ఫైర్ అవుతున్నారు. మరోవైపు ప్రభుత్వ తీరుపై నెట్ ప్రొవైడర్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.కేబుల్ కోతల కారణంగా నగరంలోని పెద్ద సంఖ్యలో బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లు ఇంటర్నెట్ కట్‌లతో ఇబ్బందులు పడుతున్నారని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై %జూూా×% డైరెక్టర్ జనరల్ ఎస్పీ కొచ్చర్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ కేబుల్స్‌ను విచక్షణారహితంగా కత్తిరించడం వల్ల ప్రజలకు ఇంటర్‌నెట్ అంతరాయం ఏర్పడిందన్నారు. "ఇంటర్నెట్ కేబుళ్లలో కరెంట్ ఉండదు. కరెంట్ షాకులకు కేబుల్ వైర్లకు ఎటువంటి సంబంధం లేదు" అని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ చర్యల వల్ల నిత్యావసర సేవ అయిన ఇంటర్నెట్ కనెక్టివిటీకి తీవ్ర అంతరాయాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు 'పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి

### ౨- ఉప్పల్ పోలీస్ స్టేషన్ సి. ఐ (ఎస్ హెచ్ ఓ) కే భాస్కర్




**ఉప్పల్, ఆగస్టు 19 ( నమస్తే హైదరాబాద్ ):** గణేష్ నవరాత్రి ఉత్సవాలకు మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి పొందాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కే భాస్కర్ సూచించారు. దీనికోసం వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్ లైన్ దరఖాస్తులో అడిగిన పూర్తి వివరాలు సమర్పించాలని కోరారు. పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులు సూచించిన సూచనలు తప్పక పాటించి సహకరించాలని, ఉత్సవాలు పూర్తయ్యేవరకు తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. వినాయక మండపాలు నిర్మించేటప్పుడు, గణనాథులను తరలించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ భాస్కర్ విజ్ఞప్తి చేశారు.

## మహాత్మాగాంధీ విగ్రహాన్ని ద్వసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 19)** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు మంచినీళ్ల మహేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ శాంతి యుత మార్గంలో బ్రిటిష్ వారిని దేశం నుంచి పారద్రోలిన మహనీయుడు, జాతిపిత మహాత్మాగాంధీ అని, అలాంటి మహనీయుడి విగ్రహాన్ని ధ్వంసం చేయడం సరైన మార్గం కాదన్నారు. కొంత మంది సంఘ విద్రోహ శక్తులు మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రపంచం మొత్తం కీర్తిస్తున్న మహనీయుడు మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతో పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## జిల్లాలో బీజేపీని తిరుగులేని శక్తిలా బలోపేతం చేస్తాం : దుర్గాప్రసాద్

**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి ) :** భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి (అర్బన్) జిల్లా కార్యదర్శిగా నియమితులైన సీనియర్ నాయకులు కళ్యాణి దుర్గాప్రసాద్, నాయకులతో కలిసి మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో కొత్తగా పదవులు పొందిన నాయకులు మరింత బాధ్యతగా పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థల సభ్యులందరినీ కలుపుకుని ముందుకుసాగుతూ జిల్లాలో బీజేపీని తిరుగులేని శక్తిలా బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే తమ ప్రథమ కర్తవ్యంగా పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు చెన్నమనేని స్రవంతి, మణిభూషణ్ చారి, పలువురు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేటీఆర్ ఆత్మీయసభను విజయవంతం చేయాలి

## శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల పిలుపు

**నమస్తే హైదరాబాద్,(శేరిలింగంపల్లి ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, రంగారావు లు అన్నారు. మంగళవారం మియాపూర్ లోని అతిథి బాంకెట్ హాల్ లో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 24 మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన మియాపూర్ లోని నరేన్ గార్డెన్ లో నిర్వహిస్తున్న శేరిలింగంపల్లి బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తల త్యాగం, కష్టపాటు, అంకితభావమే పార్టీకి బలం. ఈ ఆత్మీయ సమ్మేళన సభ ద్వారా ప్రతి కార్యకర్తకు పార్టీ భవిష్యత్తుపై స్పష్టత లభించనుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ బలోపేతం దిశగా కలిసి ముందుకు సాగేందుకు ఇది ఒక వేదిక కానుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం యాదవ్ ,వాలా హరీష్, మిద్దెల మల్లారెడ్డి, రవీందర్ యాదవ్,సతీష్ రావు, రవి యాదవ్, జమీర్, రోజా, కిరణ్ యాదవ్, బాబు మియా, భద్రయ్య, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, దార్గుపల్లి నరేష్,




శామ్లెట్ శ్రీనివాస్, శేరిలింగంపల్లి అన్ని డివిజన్ ల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ కాలనీ శ్రీ కనక దుర్గాదేవి శీతల దేవి కాళికాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏసీపీ



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ కనక దుర్గాదేవి శీతల దేవి కాళికాదేవి ఆలయంలో అమ్మవార్ల 29వ ప్రతిష్టాపన వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆలయంలో దోర్భాల కాశీనాథ్ శర్మ పర్యవేక్షణలో ఆలయ పాలక మండలి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక హోమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాలానగర్ ఏసిపి పింగళి నరేష్ రెడ్డి, ఇండస్ట్రియల్ ట్రాన్స్ పోర్ట్ శివారెడ్డి,
నవజీవన్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ ఆర్ కె రాజు హాజరై హోమంలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జవహర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు దేవాలయ కమిటీ సభ్యులు బాలనగర్ ఏసిపి నరేష్ రెడ్డి , శివారెడ్డి, ఆర్ కె రాజు లను శాలువాతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ దేవాలయ కమిటీ సభ్యులు కె. శ్రీనివాస్ రెడ్డి కుక్కల రాము ముదిరాజ్, ఎస్ఆర్ ఎంటీ వెంకటేష్, శ్రీనివాస్ చారి, దుర్గాప్రసాద్, యు. రవీందర్, కె. లింగం, ఎల్వీ శ్రీకాంత్ రమేష్ గౌడ్, యు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుగోవింద్ సింగ్ కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :**ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో 124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని గురుగోవింద్ సింగ్ కాలనీ లో వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ కాలనీ వాసులకు ఇబ్బందిగా ఉందన్న విషయం తెలుసుకున్న డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించడం జరిగింది. వరద నీటి సమస్య గురించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జి.ఎచ్.ఎం.సి, మాన్ సున్ మరియు హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జి హెచ్ ఎం సి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో మోజెస్, కె.శ్రీనివాస్,




రాజుగౌడ్, షఫీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వేతనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి ఏరియా సెంట్రల్ యూనివర్సిటీ లో గత కొన్ని రోజుల నుంచి భవన నిర్మాణ కార్మికులు, బిల్డర్ విష్ణువర్ధన్ రెడ్డి, దగ్గర కార్మికులు దేవరం, రమేష్ చంద్ర సాహు, సంతోష్ మాత్రే, రంజిత్ కుమార్, యోగేబ్ధర్, గురు ప్రసాద్ బహే, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి భవన నిర్మాణ పనులు చేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల భవన నిర్మాణం బిల్డర్ విష్ణువర్ధన్ రెడ్డి... ఆ ఆరుగురు కార్మికులకు గత 2021 మూడు సంవత్సరాల క్రితం ఇవ్వాల్సిన వేతనం మొత్తం (రెండు లక్షల యాభై) వేలు 2,50,000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు భవన నిర్మాణ బిల్డర్ ని ఎన్నిసార్లు అడిగినా ఈ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వాళ్లను ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ పట్టించుకోక పోవడంతో, అడిగి విసుగు చెందిన భవన నిర్మాణ కార్మికులు, దేవారం, రమేష్ చంద్ర సాహూ, రంజిత్ కుమార్, యోగేబ్ధర్ బహే, సంతోష్ మాత్రే, గురు ప్రసాద్ బహే, ఈ కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి భవన నిర్మాణ కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి భవన నిర్మాణ బిల్డర్ విష్ణువర్ధన్ రెడ్డి, దగ్గరికి బయలుదేరి బిల్డర్ తో పలుమార్లు చర్చించి కార్మికులకు రావలసిన వేత్తనం మొత్తం (రెండు లక్షల యాభై) వేల రూపాయలు.. 2,50,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ, ఈ కాలంలో కూడా మంచి మనసున్న కార్మిక నాయకుడు నిత్యం కార్మికులకు ఏ ఆపద వచ్చిన న్యాయం చేసి ఆదుకుంటున్న కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

# వినుకొండలో ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు..

**నమస్తే హైదరాబాద్** పట్టణంలోని లాయర్స్ స్ట్రీట్ నందుగల ఎస్ ఆర్ కలర్ ల్యాబ్ నందు 186వ ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినుకొండ ఫోటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేసనపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్లను ఏకం చేయడానికి మరింత మందిని ప్రోత్సహించే లక్ష్యంతో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19న జరుపుకుంటున్నామన్నారు. ఫోటోగ్రఫీ అంటే కేవలం ఫోటో తీయడమే కాదు.. మధురమైన క్షణాలను నిలబెట్టగలిగే ప్రత్యేకమైన కళ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు యార్లగడ్డ బుజ్జి, శ్యామ్, శ్రీనివాస్, బ్రహ్మం,సీపీ, కన్నయ్యల తో పాటు అధిక సంఖ్యలో వీడియో గ్రాఫర్లు ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.



## ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణకు శుభాకాంక్షలు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి



**నమస్తే హైదరాబాద్ :**ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైన సీపీ రాధాకృష్ణన్ ని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ , ఏపీ పార్లమెంట్ సభ్యులు న్యూఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపికైననందుకు టీడీపీ తరపున శుభాకాంక్షలను తెలిపారు. మహారాష్ట్రతో పాటు పలు రాష్ట్రాలకు గవర్నర్ గా పనిచేసిన అనుభవం రాబోయే రోజుల్లో దేశానికి సమర్ధవంతమైన సేవలు అందించడానికి ఉపకరిస్తుందని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదలకు మారుపేరైన రాధాకృష్ణన్ తమలాంటి కొత్తతరానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు.

## రోడ్డు ప్రమాదం -ద్విచక్ర వాహనదారుడు కి గాయాలు




**నమస్తే హైదరాబాద్ :**కనిగిరి రోడ్డు ఆర్టీవో కార్యాలయం పొగాకు వేలం కేంద్రానికి మధ్యలో గత కొన్ని నెలల నుంచి బ్రిడ్జిపై పెద్ద రంధ్రం పడింది. ఆర్ అండ్ బి అధికారులు గుంతకు మరమ్మత్తులను చేపట్టలేదు. ఇక్కడ పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి ఊరికి గాయాలైన సంఘటనలు ఉన్నాయి.ద్విచక్ర వాహనదారుడుకు ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి.చిన్నపాటి మరమ్మత్తుల పనులను చేయించి వాహనదారులు ప్రమాదానికి గురికాకుండా చూడాలని ప్రజల కోరుచున్నారు. అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉ ంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుం తకు మరమ్మత్తుల పనులను చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ విద్యార్థులకు అభినందన ఎమ్మెల్యే



**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని స్థానిక పామూరు రోడ్డు లోని బి.ఆర్.ఆక్స్ ఫర్డ్ పాఠశాల విద్యార్థులు ఇటీవల విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం ప్రాంగణంలో జరిగిన 10వ ఓపెన్ టైక్వాండో జాతీయ స్థాయి పోటీల్లో ఉ త్తమ ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించారు. జె.రష్మీ, జె.కీర్తన, సుఫియాన్ లు గోల్డ్ మెడల్ సాధించగా అఫ్రాన్ సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు దేహదారుఢ్యం పెంచే ఇతర విషయాలపై శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి. నరేంద్రబాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, టైక్వాండో మాస్టర్ సలాం,తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మంగళ గౌరి వ్రతము





**నమస్తే హైదరాబాద్ :**,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా దేవస్థానం ఆస్థాన పండితులు రాజా స్వామి మంగళ గౌరీ వ్రతము మంగళవారం జరిగింది. తదుపరి మంత్రపుష్పం తీర్ధ ప్రసాదములను వినియోగం జరిగి%శీ%ది. వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం కమిటీ అధ్యక్షులు కోట వెంకటనరసింహం , కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవి అమ్మవారికి జరగవలసిన కైంకర్యములు అద్భుతంగా జరుగుతున్నాయనుటలో అతిశయోక్తి లేదు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు పొంది అమ్మవారి కృపా కటాక్షములు పొందినారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం అధ్యక్షులు మురారి శెట్టి వెంకట సుబ్బారావు ,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన కమిటీ సభ్యులు,ప్రసాదు, ఇన్నమూరి నరసింహారావు, దేసు శ్రీనివాసులు, తాత ఫణీంద్ర, మోదడుగు శ్రీనివాసులు, శిఖకొల్లు కృష్ణమోహన్, గుర్రం హరిబాబు, గుర్రం అల్లూరుయ్య, కనిగిచర్ల వెంకటేశ్వర్లు, గ్రంధి శ్రీనివాసులు, ఇమ్మడిశెట్టి సుధాకర్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు ప్రయాణం ప్రభుత్వానికి భారం కాదు గంగారావు :



**నమస్తే హైదరాబాద్ :**ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం భారం కాదు బాధ్యతని బెల్లంకొండ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గుంజా గంగారావు మంగళవారం విలేకరులతో మాట్లాడారు ప్రజలు ఆనందించే ప్రతీ పథకాన్ని అవహేళన చేయటమే వైసీపీ పనిగా పెట్టుకుందా ని తెలిపారువిజయవంతంగా జయప్రదంగా ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్న స్త్రీ శక్తి పథకాన్ని చూసి వైసీపీ కడుపుమంటతో ఓర్వలేకపోతుందని గంగారావు ఘాటు వ్యాఖ్యలు చేశారు ఆధార్, పాన్, ఓటర్ కార్డుల లాంటివి జిరాక్సులు మరియు సాఫ్ట్ కాపీలు కూడా ప్రభుత్వం అనుమతిస్తుందని ఘాట్ రోడ్లలోనూ మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తుందని తెలిపారు స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం దిగ్విజయంగా అమలు కావడం వైసీపీ వారికి నచ్చుడం లేదని అన్నారు లక్షలాది మంది అక్క, చెల్లెమ్మలకు ఈ పథకం ద్వారా నేరుగా లబ్ధి చేకూరుతుందని కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలులో వైసీపీ నాయకులు సలహాలు, సూచనలు ఇవ్వాలి కానీ, అక్కసుతో ప్రవర్తించడం పట్ల ప్రజలు హర్షించారని ఇది సమంజసం కాదని గంగారావు తెలిపారు

## బి ఎన్ సి కి శుభాకాంక్షలు తెలిపిన.. ఆకుపాటి

**నమస్తే హైదరాబాద్ :** లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు యువ నాయకులు బోల్ల నరసింహారావు(బి ఎన్ సి) కి జన్మదిన శుభాకాంక్షలు ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మరియు మిత్రులు తెలిపారు.



## నూతన గృహప్రవేశ వేడుకలో.. ఆకుపాటి వెంకటేష్



**నమస్తే హైదరాబాద్ :**కందుకూరు టౌన్ కళ్యాణ్ భాయ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ , ఇండ్ల నరసింహ రావు ,తాడిపత్రి మాల్యాద్రి రెడ్డి, పుప్పాల రాంమూర్తి ,టేకెం ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## అంక భూపాలపురంలోపొలంపిలుస్తుంది



**నమస్తే హైదరాబాద్ :**,మండలం లోని అంకభూపాలపురం రైతుసేవ కేంద్రం లో పొలంపిలుస్తుంది కార్యక్రంన్నీ మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి మంగళవారం నిర్వహించారు. అయన రైతులను ఉద్దేశిస్తూ గ్రామం లోని ప్రతి భూకమతాన్ని ఈ పంట లో నమోదు చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహిస్తుందని , రైతులందరు తమ రైతుసేవా కేంద్ర సిబ్బంది సంప్రదించి తమ సర్వే నంబర్స్ లో ఉన్న పంటను విధిగా నమోదు చేసుకోవాలని కోరారు. స్థానిక రైతు సజ్జ పంటను పరిశీలించి తగు సూచనలు వివరించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది బాలకృష్ణ, గ్రామా రైతులు పాల్గొన్నారు.

## పార్థీనియం కలుపు మొక్కల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :**టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో కృషి విజ్ఞాన కేంద్రం, సహకారంతో పార్థీనియం కలుపు మొక్కల (వయ్యారిభామ) నిర్మూలనపై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. .ఈ సదస్సుకి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ మాట్లాడుతూ ఈ కలుపు మొక్క నివారణకు విద్యార్థిని విద్యార్థులు సిద్ధంగా ఉండాలని, తమ గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ముఖ్య వక్తగా పాల్గొన్న కృషి విజ్ఞాన కేంద్రం, డైరెక్టర్ శ్రీ ప్రసాద్ బాబు గారు పార్థీనియం కలుపు మొక్కల యొక్క తీవ్రతని, వ్యాప్తిని గురించి వివరించారు. ఈ కలుగు మొక్కలు వ్యవసాయ దిగుబడిని 30% తగ్గిస్తాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మన దేశానికి వ్యవసాయం ఎంతో ముఖ్యమైన వనరు అని తెలియజేస్తూ, విద్యార్థినీ విద్యార్థులు అందరూ కూడా ఈ పార్టీనియం కలుపు మొక్కల నివారణకు కృషి చేయాలని మరియు తమ తమ ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వృక్షశాస్త్ర విభాగ ఇన్చార్జి డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి తమ కళాశాలలో అనేక పర్యావరణ అనుకూల కార్యక్రమాలు చేపడుతున్నట్టు, విద్యార్థినీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు తెలియజేశారు. భారత వ్యవసాయ అభివృద్ధి మండలి, న్యూఢిల్లీ వారి స్వచ్ఛభారత్ పిలుపులో భాగంగా పార్థీనియం కలుపు మొక్కల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అవగాహన సదస్సు అనంతరం విద్యార్థినీ విద్యార్థులు కళాశాల మైదానంలో ఉన్న పార్టీనియం మొక్కలను తొలగించారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలతో పాటు కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఐ. అనూష, డాక్టర్ పి. రాజగోపాల్, శ్రీ ఎం. బాలు నాయక్, శ్రీ కే కరుణ రత్నకుమార్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీలోని మరో రైల్వేస్టేషన్‌లో ఆగనున్న వందేభారత్.. ఎక్కడో తెలుసా?

ఆంధ్రప్రదేశ్ వాసులకు రైల్వేశాఖ మరో గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలోని మరో రైల్వే స్టేషన్‌లో వందేభారత్ రైలును ఆపేందుకు నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి బెంగళూరులోని యశ్వంత్‌పూర్ మధ్య నడిచే వందేభారత్ రైలును ఇకపై హిందూపురం రైల్వే స్టేషన్‌లోనూ ఆపాలని రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది.ఈ విషయాన్ని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి స్వయంగా తెలియజేశారు. హిందూపురం మీదగా ప్రయాణించే కాచిగూడ-యశ్వంత్‌పూర్ వందే భారత్ ట్రైన్‌ను హిందూపురంలో ఆపాలని చాలా సార్లు ప్రయాణికులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీని స్పందించిన ఎంపీ ఈ విషయంపై రైల్వే శాఖ అధికారులతో చర్చించారు. హిందూపురంలో వందేభారత్ ట్రైన్‌ను ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన రైల్వేశాఖ ఉన్నతాధికారులు.. హిందూపురం రైల్వేస్టేషన్‌లో ట్రైన్‌ను ఆపేందుకు అంగీకరించారు.

ఇందుకు సంబంధించిన ఆర్డర్ కాఫీని హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కేంద్ర రైల్వే శాఖ మంత్రిని పలుమార్లు కలిసి.. కాచిగూడ-యశ్వంతపూర్ మధ్య నడిచే వందేభారత్ రైలును హిందూపురంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఆపాలని విన్నవించినట్టు ఆయన రాసుకొచ్చారు. దీనిపై రైల్వే అధికారులు స్పందించి రైలు నిలుపుదలకు అంగీకరించారని తెలిపారు. ఎప్పటినుంచి స్టేషన్లో అందుబాటులోకి వస్తుందనేది త్వరలోనే తెలియజేస్తామని చెప్పారన్నారు.




**నమస్తే హైదరాబాద్ :**
పెద్దారవీడ మండలం . ఎస్సై, వి. సాంబశివయ్య
వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గ్రామాలలో వినాయక విగ్రహాలు పెట్టి మండపాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈపండుగ శాంతియుతంగా, సుఖశాంతులతో, అందరి సహకారంతో జరగాలని పోలీసులు కోరుతున్నారు.

ఈ సందర్భంగా అందరూ కింది సూచనలను పాటించవలసిందిగా విజ్ఞప్తి:

గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ముందుగా పోలీస్ శాఖ, గ్రామ రెవిన్యూ మరియు విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవాలి.

మండపాలలో శబ్ద యంత్రాలను (డీజే, సౌండ్ సిస్టమ్) రాత్రి 10 గంటల తరువాత వినియోగించరాదు.

ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా మండపాల ఏర్పాటు చేయాలి.

మద్యం సేవించి పండుగల్లో పాల్గొనరాదు.

అశాంతి కలిగించే నినాదాలు, పాటలు, ప్రవర్తన పూర్తిగా నిషేధం.

నిమజ్జనం సమయంలో క్రమశిక్షణ పాటించి, పోలీసులు సూచించిన మార్గాలనే ఉపయోగించాలి.

మండప నిర్వాహకులు సీసీ కెమెరాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వంటి భద్రతా చర్యలు చేపట్టాలి.

ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

వినాయక విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు మండపం యొక్క కమిటీ మెంబర్స్ పోలీస్ వారి పర్మిషన్ కొరకు పోలీస్ యాప్ లో నమోదు చేసుకున్న ట్లయితే, సరైన పత్రాలు ఉన్నట్లయితే అందులోనే పర్మిషన్ కూడా జారీ చేయబడుతుంది.

వినాయక మండపాలు ఏర్పాటు చేసిన వారు రాత్రి సమయంలో మండపం వద్దనే పడుకుని అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండవలెను.

వినాయక మండపాలు ఏర్పాటులో బలవంతపు చందాలు వసూలు చేయరాదు అట్లు ఎవరైనా చేసిన యెడల పోలీసువారికి 112 కి కాల్ చేసి తెలియపరచగలరు.

వినాయక విగ్రహాల ఊరేగింపు సమయంలో గానీ మండపాల వద్ద గాని బాణసంచా పేల్చడం చేయరాదు. ప్రజలందరూ పోలీసులు ఇచ్చే ఈసూచనలు పాటించి, గణేష్ పండుగను శాంతియుతంగా, భక్తి పరవశంతో నిర్వహించవలసిందిగా మనవి.....

# రూ.2.45 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే ఇంటూరి శంకు స్థాపన



**నమస్తే హైదరాబాద్ :**మండలంలోని, కరేడు ర్యాంపు నుండి , చేవూరు వరకు రూ. 2.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు మంగళవారం శంకుస్థాపన చేశారు.

ఈ రహదారి సాకారంతో కరేడు చేవూరు గ్రామముల మధ్య మరింత దూరం తగ్గడమే కాక,మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందన్నారు. దీంతో ఇరు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,పలు అధికారులు పాల్గొన్నారు

# వైద్య శిబిరం ప్రారంభించిన ఏటుకూరి బ్రహ్మయ్య





**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలంలో తమ్మవరం గ్రామం లో మంగళవారం పెదకూరపాడు శ్యాసన సభ్యులు బాష్యం ప్రవీణ్ సూచనల మేరకు కాటూరి మెడికల్ కాలేజ్ మరియు హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరాన్ని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో గౌరవ శాసనసభ్యులు శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు ప్రజలు శిబిరాలు ఉపయోగించుకోవలసిందని కోరారు ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా పార్టీ కార్యదర్శి పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు అర్తిమల్లరమేష్ రమేష్, బెల్లంకొండ గోపాలరావు, గల్లా బాబురావు, భాష్యం ఆంజనేయులు, కేలం నాగేశ్వరరావు, గంటా రాంబాబు, పసుపులేటి మల్లేశ్వరరావు, సాంబశివరావు, కేలం గోపాలరావు, నన్నేసా గఫూర్ అజిముల్లా, గోగులపాటి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# సాంకేతిక పద్ధతులపై సమీక్ష సమావేశం



**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ లోని పార్లమెంట్ కమిటీ హాల్ లో పట్టణ ప్రణాళికలో పర్యావరణపరంగా స్థిరమైన సాంకేతిక పద్ధతులపై గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం కొమ్మాలపాటి శ్రీధర్



**నమస్తే హైదరాబాద్ :** నిరుపేద కుటుంబాల ఆర్థిక, సామాజిక వృద్ధితో, రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, పెదకూరపాడు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం అన్నారు

మాటలు తప్ప చేతలకు పనికిరాని వారే పిఫోర్ కార్యక్రమాన్ని తప్పుపడుతున్నారు

- రాష్ట్రంలో పేదిరిక నిర్మూనలతో పాటు... ఏపీ ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పథకాలు అమలు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది అని తెలిపారు
- అసాధ్యాలను ఆచరణ సాధ్యం చేయడమే చంద్రబాబు గారి విశ్వసనీయత అని తెలిపారుపల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా శ్రీధర్ ఆయన మాట్లాడుతూ ..

“ ప్రజారంజక పాలనతో కూటమిప్రభుత్వం ఏడాదిలోనే ప్రజల మనసులు గెలిచిందని సూపర్ సిక్స్ పథకాల అమలుతో అన్నివర్గాల ఆదరాభిమానాలు పొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల మద్ధతుతో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిపనులు పరుగులు పెట్టిస్తున్నారు. పరిశ్రమల స్థాపన, పెట్టుబడుల ఆకర్షణతో పాటు మరోపక్క పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ఆయన ఆలోచనలు వేగంగా అమల్లోకి వస్తున్నాయని అన్నారు దానిలో భాగంగానే పి ఫోర్ కార్యాచరణ దిశగా ముఖ్యమంత్రి సన్నద్ధమయ్యారనీ తెలిపారురాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సదుద్దేశంతో, గొప్ప ఆశయంతో చేపట్టిన పథకమే పి ఫోర్ (జీరో పవపార్టి ప్రోగ్రాం) అని ఈ పథకం అమలుతో రాష్ట్రంలో ఉన్న పేదరికాన్ని దశలవారీగా రూపుమాపాలన్నదే ప్రభుత్వ ఆలోచన అన్నారు రాష్ట్రంలో అట్టడుగున ఉన్న 20 శాతం పేద కుటుంబాలను ఆర్థికంగాఎదిగేలా చేయాలన్న సంకల్పందిశగా ప్రభుత్వం సాగుతుందని చెప్పారు సంపన్నుల్ని పేదల్ని ఒకతాటిపైకి తీసుకొచ్చి, వారిమధ్య ప్రభుత్వం వారధిగా ఉండి.. పేదకుటుంబాలకు అవసరమైన ఆర్థిక, ఇతర సహాయ సహకారాలు అందించి, ఆయా కుటుంబాల్లోని వారికి అన్నివిధాలా చేయూతనిచ్చి, వారికి అండగా నిలవడమే పి ఫోర్ ప్రధాన లక్ష్యం అని అన్నారు.


అధికాదాయం ఉన్న సంపన్నవర్గాలు తమకు తోచినవిధంగా పేదలకు సాయం చేయడం ద్వారా, ఆర్థిక అసమానతలు తగ్గించి పరోక్షంగా రాష్ట్రాభివృద్ధికి సహకరించినవారు అవుతారని పథకం అమలుతో 2029 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలన, 2047 నాటికి దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ కీలకభూమిక పోషించాలన్నదే చంద్రబాబు ప్రధాన లక్ష్యం అని అసాధ్యాలను ఆచరణ సాధ్యం చేసిన చంద్రబాబు అనుభవంతో ఆయన ఆశయం నెరవేరి.. పేదల జీవితాల్లో గొప్ప మార్పులు రావాలని ఆకాంక్షిస్తూ పీ ఫోర్ అమల్లో మనమూ భాగస్వాములవుదాం అని అన్నారు.. పి ఫోర్ అమలు అసాధ్యమంటూ... పేదరికం ప్రామాణికాలను తప్పుపడుతూ, రాష్ట్రంలో కోటికి పైగా పేద కుటుంబాలున్నయని చెబుతున్న వారు, గతంలో ఐదేళ్లు అధికారంలో ఉండి పేదరిక నిర్మూలను ఏంచేశారో ఆలోచించుకోవాలని గత పాలకులు రాష్ట్రంలో ఒక్క నిరుపేద కుటుంబాన్ని ఆర్థికంగా, సామాజికంగా వృద్ధిలోకి తీసుకురాలేని అసమర్థులుగా మిగిలిపోయారన్నారు కొమ్మలపాటి తెలిపారు

# మెగా కిసాన్ మేళా లో పాల్గొన్న మంత్రి అచ్చం నాయుడు



**నమస్తే హైదరాబాద్ :**వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా కిసాన్ మేళా సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గౌరవనీయులు కింజవరపు అచ్చం నాయుడు పాల్గొన్నారు ఆయనతోపాటు ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి , అరవింద బాబు , కన్నా లక్ష్మీనారాయణ , పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు గారు, జి డి సి సి బి చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు , జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారు, బిజెపి నాయకులు నల్లబోతుల వెంకట్రావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం డాక్టర్ గోదా జాన్ పాల్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు



**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ ఆంధ్ర భవన్ లోని అంబేద్కర్ గారి విగ్రహం వద్ద మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వాలు తెచ్చిన ఆర్డినెన్స్ ని రద్దు చేయాలని ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో పార్లమెంట్ సభ్యులు ఈ విషయంపై చర్చించాలని ముందుగా ఆంధ్ర భవనం లోని అంబేద్కర్ గారి విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా జాన్ పాల్ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ పేరిట మాల మాదిగలను విభజిస్తూ రాజ్యాంగ వ్యతిరేకమైన నిర్ణయాలను రెండు తెలుగు రాష్ట్రాలు తీసుకోవటం వారిని పూర్తిస్థాయిలో అణిచివేయటమేనని పార్లమెంటులో అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన ఎంపీలు కేవలం ఇది మాలా మాదిగ సమస్యలుగా చూడకుండా రాజ్యాంగంలోని హక్కులుగా ఆనంద రోజుల్లో వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పార్లమెంట్లో కచ్చితంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాట్లాడాలని, ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ కల్పించే దిశగా ప్రభుత్వాలు చొరవ చూపి దేశంలో జరగవలసిన జనాభా లెక్కలను త్వరితగతిన చేసి ఆర్థికంగా సామాజికంగా వెనకబడిన వర్గాలకు వర్ణ అభివృద్ధి దిశలో నడిపించే విధంగా ప్రభుత్వాలు చొరవ చూపాలని ఎస్సీ వర్గీకరణ విషయాలు న్యాయస్థానాలలో పోరాటంతో పాటు ప్రజాక్షేత్రంలో కూడా పెద్ద ఎత్తున పోరాటం చేస్తూ ఎస్సీల వర్గీకరణను నిలిపి వేసే దిశగా రెండు ప్రభుత్వాలు మరోసారి ఆలోచించి వారికి అవసరమైన సంక్షేమ పథకాలు ద్వారా అభివృద్ధి చేయాలే తప్ప ఎస్సీ వర్గీకరణ పేరిట విడగొట్టు పద్ధతిని మానుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వెంటపల్లి జాన్ మార్క్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు, రాష్ట్ర మహిళా కార్యదర్శి మీట్ట సునీత, కీర్తిపాటి వెంకటేశ్వర్లు చింతమల్ల శ్రీనివాసరావు, పగిడిపల్లి విజయ్ కుమార్, కొమ్మ తోటి సుధాకర్, జంగా సీతయ్య, పెనుమాల రమేష్, రాయిని చిన్న, లోకేష్, నెలపాటి నాగేశ్వరావు,దారా పాపారావు,నూకతోటి కిషోర్, గోదా నీలాంబరం, శ్రీనివాసులు, కొమ్మతోటి వేణు, పిట్ట అర్జున్ తదితరులు పాల్గొన్నారు ...

# సినిమా



## ఇట్స్ అఫీషియల్.. అమర జవాన్ మురళీ నాయక్ జీవితంపై సినిమా..

భారత్ %–% పాకిస్తాన్ మధ్య జరిగిన 'ఆపరేషన్ సింధూర్'లో తెలుగు జవాన్ మురళీ నాయక్ (22) వీర మరణం పొందిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా కళ్లితండాకు చెందిన మురళీ నాయక్ 2022లోఅగ్నివీర్ గా భారత సైన్యంలో చేరాడు. ఆపరేషన్ సింధూర్ ముందు వరకు వేర్వేరు చోట్ల పనిచేసిన మురళీ నాయక్ భారత్- పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతలతో కశ్మీర్ కు వచ్చాడు. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద పహారా కాస్తూ పాక్ సైనికుల చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. . సైనికుడిగా దేశానికి సేవ చేయాలని సైన్యంలో చేరిన మురళీ నాయక్ చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలిచి వేసింది. ఈ విషాదం నుంచి అతని కుటుంబ సభ్యులు ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఈ అమర జవాన్ జీవిత కథ ఆధారంగా తెలుగులో ఓ సినిమా తెరకెక్కుతోంది. ఈ విషయాన్ని విశాన్ ఫిల్మ్ ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. యంగ్ హీరో, బిగ్ బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ ఈ చిత్రంలో మురళీ నాయక్ పాత్రను పోషించనున్నారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో పాన్ ఇండియా రేంజ్ లో ఈ బయోపిక్ ను నిర్మిస్తున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.

కాగా కొన్ని రోజుల క్రితం గౌతమ్ కృష్ణ అమర జవాన్ మురళీ నాయక్ కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం చేశాడు. తన సినిమా సోలో బాయ్ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ స్టేజ్ పైనే మురళీ నాయక్ కుటుంబానికి లక్ష రూపాయలు అందజేశాడు. ఇప్పుడు అదే అమర జవాన్ బయోపిక్ లో నటించేందుకు రెడీ అయ్యాడు గౌతమ్. 'ఇది కేవలం ఒక సినిమా కాదు. ఒక రియల్ హీరో స్టోరీ. ఇప్పటివరకు తెలుగు సైనికుడి జీవితంపై ఒక్క బయోపిక్ కూడా రాలేదు. ఇదే తొలి ప్రయత్నం. సోలో బాయ్ సినిమా విడుదల సమయంలోనే మురళీ నాయక్ కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడాను. అప్పుడే ఆయన గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. మురళీ నాయక్ గురించి చెబుతుంటే కన్నీళ్లు ఆగలేదు. ఇంతటి గొప్ప గాథను తెరపైకి తీసుకొచ్చే అవకాశం రావడం నా అదృష్టం. ఆయన తల్లిదండ్రులను అనుమతి కోరగా, వారు ఏమాత్రం ఆలోచించకుండా అంగీకరించారు' అని గౌతమ్ చెప్పుకొచ్చారు.





## రోజూ పొద్దున్నే ఖాళీ కడుపుతో ఈ టీ తాగారంటే.. రోజంతా పారా హుషారే!

నిమ్మగడ్డి ఒక సూపర్ హెర్బ్. సరళంగా చెప్పాలంటే ఇది ప్రకృతి అదించిన అమృతం. వర్షాకాలంలో సంభవించే వివిధ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించడానికి ఇది దివ్యౌషధంలా పనిచేస్తుంది. చాలా మందికి లెమన్ గ్రాస్ గురించి పెద్దగా తెలియదు. కానీ ఈ గడ్డిలో చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దీన్ని ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. దీనితో ప్రతిరోజూ ఓ కప్పు టీ తయారు చేసుకుని తాగితే అనేక ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఉదయం టీగా దీన్ని తాగడం వల్ల శరీరంలో ఊహించని మార్పులు రావడం మీరు గమనిస్తారు. రోజూ ఉదయాన్నే ఓ కప్పు నిమ్మగడ్డి టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

బరువు తగ్గడం, కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది

యాంటీఆక్సిడెంట్లు, యాంటీమైక్రోబయల్ లక్షణాలు అధికంగా ఉండే లెమన్ గ్రాస్ అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఉదయం టీలాగా దీన్ని తాగడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. నిమ్మ గడ్డి టీ తాగడం వల్ల పేగులో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. అంతే కాదు ఇది జీవక్రియను కూడా పెంచుతుంది. ఈ టీని రోజుకు రెండుసార్లు తీసుకోవడం వల్ల కడుపు చుట్టూ పేరుకుపోయిన కొవ్వును కూడా కరిగిపోతుంది.

మలబద్ధకం నుంచి ఉపశమనం

రోజూ ఒక కప్పు లెమన్‌గ్రాస్ టీ తాగడం వల్ల అసిడిటీ, గ్యాస్ట్రిటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది ప్రేగు కదలికలను సజావుగా చేయడంలో సహాయపడుతుంది. అంతేకాదు, ఇది పేగు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఇది ఉబ్బరం, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలను నివారిస్తుంది. ఇది శరీరాన్ని కాలానుగుణ ఇన్ఫెక్షన్ల నుంచి కూడా రక్షిస్తుంది. లెమన్‌గ్రాస్ టీలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీమైక్రోబయల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంపై ఫ్రీ రాడికల్స్ ప్రభావాలను తగ్గిస్తాయి. కాలానుగుణ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తొలగిస్తాయి. అందువల్ల, ఉదయం ఖాళీ కడుపుతో దీనిని తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.


నిద్రలేమి సమస్య నుంచి ఉపశమనం

లెమన్‌గ్రాస్ టీలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. కీళ్లలో వాపు, నొప్పిని తగ్గిస్తాయి. ఇందులో ఉండే ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు వాపు నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇది కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. అంతేకాదు, లెమన్‌గ్రాస్ టీ శరీరాన్ని విశ్రాంతి తీసుకోవడానికి సహాయపడుతుంది. ఉదయం ఈ టీ తాగడం వల్ల రోజంతా అలసట దరిచేరకుండా చేసి రోజంతా శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వీటన్నిటితో పాటు ఈ టీ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. మెదడును సడలిస్తుంది. తలనొప్పి సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది. నిద్రలేమి సమస్యను తొలగిస్తుంది.

లెమన్ గ్రాస్ టీ ఎలా తయారు చేయాలంటే?

ముందుగా ఒక పాత్రలో ఒక కప్పు నీళ్ళు తీసుకుని వేడి చేయాలి. నిమ్మ గడ్డి కడిగి, ముక్కలుగా కోసి వేడినీటిలో కలపాలి. తర్వాత కొద్దిసేపు మరిగించాలి. టీ తయారైన తర్వాత దానిని వడకట్టి, రుచికి కొద్దిగా తేనె వేసి రోజుకు రెండుసార్లు తాగొచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో తాగడం ఇంకా మంచిది.

## యూరిక్ యాసిడ్ ఎక్కువైతే గుండెపోటు వస్తుందా..?



శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటే అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ముఖ్యంగా దీని వల్ల రక్తపోటు వచ్చే ప్రమాదం రెట్టింపు అవుతుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా ఇది మన కీళ్ళలో చేరి గౌట్, మూత్రపిండాల్లో రాళ్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఈ ప్రమాదాల గురించి.. అలాగే యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు కనిపించే లక్షణాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. యూరిక్ యాసిడ్ పెరిగితే ఏం జరుగుతుంది..?యూరిక్ యాసిడ్ అనేది శరీరం ప్యూరిన్ లను విచ్ఛిన్నం చేసినప్పుడు ఏర్పడే ఒక వ్యర్థ పదార్థం. సాధారణంగా ఇది మూత్రం ద్వారా శరీరం నుండి బయటకు పోతుంది. కానీ దీని ఉత్పత్తి పెరిగినప్పుడు లేదా శరీరం దాన్ని సరిగ్గా బయటకు పంపలేనప్పుడు అది రక్తంలో పేరుకుపోతుంది. కీళ్లలో నొప్పి.. రక్తంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు అది సూదులలాంటి చిన్న స్ఫటికాలుగా మారి కీళ్లలో పేరుకుపోతుంది. దీని వల్ల తీవ్రమైన నొప్పి, వాపు వస్తుంది. ఈ పరిస్థితిని గౌట్ అంటారు. ముఖ్యంగా కాలి బొటన వేలులో నొప్పి, వాపు ఎక్కువగా కనిపిస్తాయి. కాలక్రమేణా ఈ స్ఫటికాలు కీళ్లను శాశ్వతంగా దెబ్బతీస్తాయి.

## 26 బంతుల్లో కంగారెత్తించిన హనుమాన్ భక్తుడు.. వన్డేల్లో తొలిసారి అద్భుతం..



దక్షిణాఫ్రికా స్టార్ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో చెలరేగిపోయాడు. తన డేంజరస్ బౌలింగ్‌తో 5 వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా బ్యాటర్స్‌ను ఆధిపత్యం చెలాయించకుండా క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టాడు. అతని బౌలింగ్ కారణంగా, ఆస్ట్రేలియా పూర్తిగా వెనుకబడిపోయింది. కేశవ్ మహారాజ్ కేవలం 26 బంతుల్లో ఐదు వికెట్లు పడగొట్టాడు. ఆస్ట్రేలియా బ్యాటింగ్‌లో తుఫాన్ ఆరంభం ఇచ్చింది. కానీ, ట్రావిస్ హెడ్ ఔట్ అయిన వెంటనే, కేశవ్ మహారాజ్ మిగిలిన ఆటగాళ్లను తన బలిపశువులా మార్చుకున్నాడు.వన్డే క్రికెట్‌లో అరుదైన ఘనత.. ఈ మ్యాచ్‌లో, కేశవ్ మహారాజ్ మొదట మార్నస్ లాబుస్చాగ్నేను అవుట్ చేశాడు. అతను ఒక పరుగు మాత్రమే చేయగలిగాడు. మహారాజ్ అతన్ని %ాదీఔ%గా అవుట్ చేశాడు. ఆ తర్వాత కామెరాన్ గ్రీన్‌ను కూడా తన బాధితుడిగా చేసుకున్నాడు. కామెరాన్ గ్రీన్ మూడు పరుగులు మాత్రమే చేసి బౌల్డ్ అయ్యాడు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో వరుసగా రెండు బంతుల్లో కేశవ్ మహారాజ్ 2 వికెట్లు పడగొట్టాడు. అతను మొదట 5 పరుగులు మాత్రమే చేసిన జోష్ ఇంగ్లిస్‌ను అవుట్ చేశాడు. ఆ తర్వాతి బంతికే అలెక్స్ కారీకి పెవిలియన్‌కు తిరిగి వెళ్ళే మార్గాన్ని కూడా చూపించాడు. ఈ మ్యాచ్‌లో అలెక్స్ కారీ తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు.

ఆరోన్ హార్డీని ఔట్ చేయడం ద్వారా కేశవ్ మహారాజ్ వన్డే ఫార్మాట్‌లో తన తొలి ఐదు వికెట్ల రికార్డును పూర్తి చేశాడు. దీనికి ముందు, మహారాజ్ వన్డే క్రికెట్‌లో ఎప్పుడూ ఐదు వికెట్లు పడగొట్టలేదు. ఆస్ట్రేలియా ఈ మ్యాచ్‌ను చాలా బాగా ప్రారంభించింది. 7 ఓవర్లలో 60 పరుగులు చేసింది. అయితే, మహారాజ్ బౌలింగ్ చేయడానికి వచ్చిన వెంటనే, అతను మ్యాచ్‌ను పూర్తిగా దక్షిణాఫ్రికా వైపు మళ్లించాడు.దక్షిణాఫ్రికా 296 పరుగులు..

ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో దక్షిణాఫ్రికా ముందుగా బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 296 పరుగులు చేసింది. జట్టు తరపున ఐడెన్ మార్క్రామ్ 9 ఫోర్ల సహాయంతో 82 పరుగులు చేయగా, కెప్టెన్ టెంబా బావుమా 65 పరుగులు సాధించాడు. మాథ్యూ బ్రీట్జ్కే 57 పరుగులు చేయగా, ర్యాన్ రికెల్టన్ 33 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా తరపున ట్రావిస్ హెడ్ 9 ఓవర్లలో 57 పరుగులకు నాలుగు వికెట్లు పడగొట్టాడు.

## ఒక్క మ్యాచ్‌లోనూ చోటు దక్కించుకోని ఐదుగురు.

ఆసియా కప్ 2025 కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి తన 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఈ టోర్నమెంట్ కోసం ఎంపిక చేసిన జట్టు అనుభవంతోపాటు యువకుల గొప్ప మిశ్రమంగా మారింది. ఈ టోర్నమెంట్‌లో జట్టును నడిపించే బాధ్యత సూర్యకుమార్ యాదవ్ చేతుల్లో ఉంటుంది. అతను కొంతకాలంగా ఈ ఫార్మాట్‌లో టీమ్ ఇండియాకు నాయకత్వం వహిస్తున్నాడు. అదే సమయంలో, శుభ్‌మాన్ గిల్ కూడా టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. అతను వైస్ కెప్టెన్ బాధ్యతను కూడా స్వీకరిస్తాడు. దీంతో పాటు, ఈ టోర్నమెంట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేని ఐదుగురు ఆటగాళ్లను కూడా బీసీసీఐ ఎంపిక చేసింది.

ఆసియా కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేని ఐదుగురు..

15 మంది సభ్యుల జట్టుతో పాటు ఐదుగురు ఆటగాళ్లను స్టాండ్‌బైగా బీసీసీఐ ఎంపిక చేసింది. వీరిలో ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్ ఉన్నారు. స్టాండ్‌బై ఆటగాళ్లను ప్రధాన జట్టులో చేర్చలేదు. కాబట్టి వారికి మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించదు. అయితే, జట్టుకు అవసరమైతే, ఈ ఆటగాళ్లలో ఎవరినైనా ప్రధాన జట్టులోకి తీసుకోవచ్చు. అప్పుడు వారు ప్లేయింగ్ 11లో కూడా భాగం కావొచ్చు.

స్టాండ్‌బై ఆటగాళ్ళు నేరుగా టోర్నమెంట్‌లో పాల్గొనరు. కానీ, వారు జట్టుకు బలమైన బ్యాకప్‌గా ఉంటారు. ప్రధాన జట్టులోని ఒక ఆటగాడు గాయం లేదా ఇతర కారణాల వల్ల టోర్నమెంట్‌కు దూరంగా ఉంటే, ఈ స్టాండ్‌బై ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది. ఇటువంటి పరిస్థితిలో, అవసరమైతే జట్టుకు మ్యాచ్ విన్నర్లుగా నిరూపించగల ఆ ఐదుగురు ఆటగాళ్లను %దీజజ×% స్టాండ్‌బైలో ఉంచింది. ప్రసిద్ధ్ కృష్ణ తన ఫాస్ట్ బౌలింగ్‌తో, వాషింగ్టన్ సుందర్ తన ఆల్ రౌండ్ సామర్థ్యంతో, రియాన్ పరాగ్, యశస్వి జైస్వాల్ తమ దూకుడు బ్యాటింగ్‌తో, ధ్రువ్ జురెల్ తన వికెట్ కీపింగ్, బ్యాటింగ్‌తో ఎప్పుడైనా జట్టులో చేరడానికి సిద్ధంగా ఉంటారు.

2025 ఆసియా కప్ కోసం టీం ఇండియా జట్టు: సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్, హర్షిత్ రాణా, రింకూ సింగ్.



ఒక్క మ్యాచ్ ఆడకుండా తిరిగొచ్చేది వీళ్లే..!

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..